# శిక్ష

పిల్లల పాలిట శాపమయిన ఆ పెద్దల తప్పేమిటి?

ఓ.లక్ష్మీ రాజేశ్వరి కథ

"బామ్మా! నేను బావను తప్ప మరొకరిని చేసుకోను, అని లక్షసార్లు చెప్పాను!" అని కోపంగా కసిరింది శిరీష.

"ఆ దౌర్భాగ్యపు వెధవనా! నువ్వు వరించింది. లోకంలో మగాళ్ళే లేనట్టు, వాడిని ప్రేమించానని చెప్పటానికి సిగ్గులేదూ?" అంది వ్యంగ్యంగా విమలమ్మ.

"ఎందుకు సిగ్గుపడాలి? నేను కానిపనేమి చేసాను! అయినా మనస్సుకి నచ్చిన వారిని ప్రేమిస్తారుకానీ, ఎవరో చెపితే ప్రేమిస్తే అది ప్రేమకాదు నటన. నేను పరాయివాడిని, కులం కానివాడిని ప్రేమించినట్టు బాధపడిపోతావే! స్వయానా మేనత్త కొడుకును ప్రేమించాను తప్పా!" నిలదీసి అడిగింది శిరీష.

"విమలా! నేను చెపుతూనే వున్నాను కదే, అది వినదూ మొండిది అని విన్నావా? నువ్వు నా ప్రాణం తీసి పంపిస్తివి వారి ఇంటికి. అయినా నిన్ను అని ఏం లాభంలే, పెళ్ళయిన నాటినుండి నువ్వు గీచిన గీటుదాటకుండా కట్టడి చేసావు! ఆ అలవాటు చొప్పున మంచి, చెడు ఆలోచనలేకుండా చేస్తున్నాను. కాసిని మంచినీళ్ళు తెచ్చి తగలడు!" అని విసురుగా పైపంచె తీసి పక్కనవేసి, సోఫాలో కూలబడ్డారు రాజారావుగారు. అప్పుడే వచ్చారు ఆయన. వారి సంభాషణ విన్న తర్వాత అన్నారు ఆ మాటలు.

మౌనంగా లోపలికి వెళ్ళారిద్దరు.

మంచినీళ్ళ భర్తకిస్తూ—

"ఏమన్నారండి? వాళ్ళు!" అడిగింది.



ఆయన ఎదురుగ వేలమీద చతికలబడు తూ విమలమ్మ.

"వారు వచ్చి అమ్మాయిని చూస్తామని చెప్పారు! కాని దీని వరస చూస్తే ఇలా వుంది కదా? తీరా వాళ్ళు వచ్చిన తర్వాత రసాభాసా అవదు కదా మన పని!"

"ఆ! దాని ముఖం. ప్రేమా? దోమా? ఎర్రగ, బుర్రగ ఉన్నాడు కదాని ఆశపడుతుం

ది వాడివి. అయినా ఆ ముష్టి వెధవకి చూస్తూ చూస్తూ ఎలా కట్టబెడదామండీ బంగారం వంటి పిల్లను!"

"విమలా! నీకిష్టంలేదు ఊరుకో అంతే. అనవసరం మాటలు ఎందుకు చెప్పు!"

"ఏమిటీ! నావి అనవసరపు మాటలా!" అని బుగ్గలు నొక్కుకుంది ఆశ్చర్యంగా.

"నన్ను విసిగించక అవతలకి వెళ్ళు!" కోపంగా కసిరారాయన. మూతి బిగదీసుకుంటూ లేచి వెళ్ళిందామె.

వంటరిగా ఉన్న ఆయన మనస్సు గతం గురించి ఆలోచిస్తోంది. నిజానికి 'కృష్ణసాగర్' లాంటి వ్యక్తి కోట్లు కుమ్మరించినా దొరకడు. కాని విమలకి ఇష్టంలేదు. కృష్ణసాగర్‌కి లోపం ఏమీలేదు. లేని వాళ్ళకి పుట్టటం మినహా. ఆయన మనస్సు గతంలోకి పరుగుతీసింది.

* * *

ఆ రోజు అల్లుడి దగ్గరనుంచి టెలిగ్రామ్ అందగానే ఉన్నపళాన బయలుదేరి వచ్చారు రాజారావు దంపతులు.

"పద్మకి వంట్లో బాగుండటంలేదు. డాక్టర్ల దగ్గరికి వెళితే వారం రోజుల తర్వాత రమ్మన్నాడు. ఎందుకయినా మంచిదని మీకు టెలిగ్రామ్ ఇచ్చాను. ఈ రోజే హాస్పటల్‌లో జాయిన్ చేద్దాం పద్మని" అన్నాడు కిషోర్.

అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని హాస్పటల్‌కి వెళ్ళబోతున్నారు వాళ్ళు. పద్మ, ఆమె తల్లిదండ్రులు కారులో కూర్చున్నారు. కిషోర్ పని వాళ్ళను జాగర్తగ ఉండమని చెప్పి కారు దగ్గరకు వస్తున్నాడు.

ఇంతలో మెయిన్‌గేటు దాటి లోపలికి వచ్చి, "బాబుగారూ! మీ పాదాలు పట్టుకుంటాము లేవలేని పిల్లనాయనా! కాస్త జాగా ఇచ్చి పుణ్యం కట్టుకోండి. అమ్మాయికి పురుడు అవగానే వెళ్ళిపోతాము" అంటూ కిషోర్ కాళ్ళదగ్గర దుమ్ములో చతికిలబడి దీనంగా వేడుకుంది ముసలది.

"ఛీ! పాపిష్టిదానా? ఎందుకు వచ్చావిక్కడికి? వెళ్ళు. ముందిక్కడనుంచి. మంచి శకునమే!" అంది చీత్కారంగ విమలమ్మ కారు దిగి.

"బాబుగారూ! మీకు ఇంత చోటుంది కదా! కాస్త జాగ ఇస్తే మీ చోటు అరిగిపోతుందా? దొరగారు! అమ్మాయి నడవలేకుండా వుంది. కాస్త దయచూపండి బాబూ!" అని రెండు చేతులు జోడించి ప్రార్థించింది ముసలది.

ఇంతలో గేటు దగ్గర ఉన్న అమ్మాయి మూలుగు వినిపించింది. ఆ అమ్మాయి రూపం బాగానేవుంది. కిషోర్ గేటు దగ్గరికి వెళ్ళి అటు, ఇటు చూస్తున్నాడు. కొన్ని క్షణాల తర్వాత రెండు చేతులతో చప్పట్లు కొట్టి ఆటోని పిలిచాడు. మూడు ఆటోలు ప్రత్యక్షమయినాయి గేటుముందు.

"ఏయ్, ఇలా రా!" అని పిలిచి "వీళ్ళిద్దరిని హాస్పటల్ దగ్గర దించాలి" అన్నాడు ఆటో డ్రైవర్‌తో.

మౌనంగా వెళ్ళిపోయారు ఇద్దరు.

"నేను చేరుస్తాను" అంటూ వచ్చాడు మూడవ వాడు. ముసలది, దాని కూతురు ఆటోలో ఎక్కారు. ఆటో డ్రైవర్ చేతిలో రెండు పది నోట్లు పెట్టి, హాస్పటల్ పేరు

చెప్పాడు. విభ్రాంతిపోయి చూస్తున్నారందరు. పరోపకారి బయలుదేరాడు అనుకుని మూతి మూడువంకరలు తిప్పింది విమలమ్మ.

అవేమీ పట్టించుకోకుండా కారెక్కాడు కిషోర్. విమలమ్మ కూడా తప్పనిసరై ఎక్కి కూర్చుంది. కారు వేగంగా వెళుతోంది. అంతకంటే వేగంగా పరుగెడుతున్నాయి కిషోర్ మనసులో ఆలోచనలు.

ఆ ముసలిదాన్ని చూచి అందరు ఎంత చీదరించుకున్నారు. అయినా ఆ ముసలిదాని కూతురు, పద్మ ఒకే పొజిషన్‌లో వున్నారు. తన బిడ్డకి అయితే అది అపురూపం. ముసలిదాని కూతురు మీద కనీసం మానవత్వం కూడా లేకుండా ప్రవర్తించటం, ఎంత స్వార్థం మానవులలో గూడుకట్టుకుంది? అసలు ఆ ముసలిదాన్ని వెళ్ళమని చెపుదామనుకున్నాను ముందు. తర్వాత ఆమె చెప్పిన మాటలకి మనస్సు చలించి, కారు షెడ్ ప్రక్కన ఉండమని చెపుదామనుకున్నాను. అత్తయ్య వచ్చి అలా చీదరించుకోవటంతో అలా చెయ్యవలసి వచ్చింది. ఏదిఏమైనమా చేతనయిన సహాయంచేస్తే తప్పులేదు కదా తోటి వారికి.

అందులో ఇలాంటి వాళ్ళకి చేస్తే మరి ఎంత తృప్తి కలుగుతుంది. ఇంతలో కారు హాస్పటల్ ముందుకొచ్చింది. కిషోర్ ఆలోచనలకి స్వస్తిచెప్పి కారు దిగాడు. పద్మ, ఆమె తల్లిదండ్రులు దిగారు. కారుకి లాక్‌వేసి వస్తున్నాడు కిషోర్.

''అయ్యగారూ!'' కేక వినిపించి కిషోర్‌కి.

''మమ్ములను ఎవరు చేర్చుకోలేదు దొరగారూ! అమ్మాయికి నెప్పులెక్కువయ్యాయి స్వామి!'' అంది ముసలది.

ముసలిదాని కూతురు బాధతో మెలికలు తిరిగిపోతోంది నేలమీద పడుకుని.

కిషోర్ ఆ దృశ్యం చూచి చాలా బాధపడ్డాడు. వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లి తీసుకొచ్చాడు అతనిని. డాక్టర్ చూచి చాలా హొచ్చుకున్నాడు.



"డాక్టర్! ఆమెను స్పెషల్ వార్డుకు పంపించండి ఆమెకి అయ్యే ఖర్చంతా నేను భరిస్తాను!" అన్నాడు కిషోర్

డాక్టర్ ఇద్దరు నర్సులను పిలిచి, ఆమెను స్పెషల్ రూమ్‌లో చేర్పించారు. అందరు చీదరించుకోవటమే వాళ్ళను చూచి పద్మ రూమ్ ప్రక్కనే ముసలిదాని కూతురు రూమ్ వుంది. అల్లుడు చేసిన ఈ పనికి అత్తమామలకి కోపంగా వుంది అతని మీద.

కిషోర్ ఇది గమనించకపోలేదు. పద్మ మాత్రం ఇవేమీ అంత పట్టించుకోలేదు.

* * *

పద్మకి రెండవ రోజు సాయంత్రానికి ఇద్దరు పిల్లలు పుట్టారు. కవలలు, ఒక ఆడ, ఒక మగ. పద్మకి మాత్రం చాలా బ్లడ్ పోయింది. రక్తం ఎక్కిస్తే కాని బ్రతకదన్నారు డాక్టరు. పద్మ తల్లిదండ్రులది, కిషోర్‌ది రక్తం పరీక్ష చేసారు డాక్టరు. కాని పద్మ గ్రూప్ కాదు.

ముసలిదాని కూతురికి పండంటి మగపిల్లాడు పుట్టాడు. దాని పరిస్థితి ఏమీ బాగాలేదు. చాలా నీరసంగా వుంది మనిషి.

"కిషోర్‌గారూ! పద్మగార్కి రక్తం ఎక్కించకపోతే బ్రతకదు, ఆ పని త్వరగా చెయ్యాలి. మా దగ్గర కూడా ఆమె గ్రూప్‌కి సరిపోయే రక్తం లేదు!" అని వెళ్ళాడు డాక్టరు.

కిషోర్‌కి ఏమిచెయ్యాలో తోచటంలేదు. ఇంకేదైనా అయితే ఎంత డబ్బు అయినా ఖర్చుపెట్టి తేగలను కాని ఆమె గ్రూప్ రక్తం ఎలా తీసుకురావాలి అనుకున్నాడు. పద్మ మంచంమీద అపస్మారక స్థితిలో వుంది. పద్మకి ఏమైనా అయితే... నో... అలాంటిది జరగటానికి వీలులేదు. నా పిల్లలు తల్లిలేని పిల్లలు కావటానికి వీల్లేదు అనుకుంటూ ఆ రూమ్ దాటి వస్తున్నాడు.

పక్క రూమ్‌లో నుంచి ముసలిది వచ్చి కిషోర్ కాళ్ళమీదపడి దణ్ణంపెట్టుకుని "రండి! బాబూ! మా గుంటడిని చూద్దురు గాని" పిలిచింది.

ఆమె వెంట వచ్చాడు. పిల్లాడు చాలా బాగున్నాడు ముచ్చటగా. ఇంతలో నర్సు వచ్చింది. ఆమెను పరీక్ష చేసింది.

కిషోర్ మనస్సులో ఆశ తళుక్కుమంది వెంటనే "నర్సు ఆమె రక్తం పరీక్ష చెయ్యండి" అన్నాడు.

ఆశ్చర్యంగా చూచింది నర్సు.

వెంటనే అక్కడనుంచి వెళ్ళి డాక్టరుతో వచ్చింది. డాక్టర్ ఆమె రక్తం పరీక్షచేసి, "సరిపోయిందండి ఇది పద్మగారి గ్రూప్ రక్తమే!" అన్నాడు.

వీళ్ళ మాటలు అర్థంకాలేదు ముసలిదానికి.

"ఆమె చాలా వీక్‌గా వుంది కిషోర్‌గారు ఎలా ఆమె రక్తం తీసేది?"

"నాకేమైనా ఫరవాలేదు నన్ను కాపాడిన దేవుడికి వెంటనే రుణం తీర్చుకొనే అవకాశమొచ్చింది. నా రక్తం తీసుకోండి. అమ్మగారికి కావలసినంత. ఆ దేవుడు ఇంటిని చీకటి చెయ్యొద్దు. నా మాట వినండి!" అంది ముసలిదాని కూతురు.

నిర్వాణ్ణులయ్యారందరు.

వెంటనే డాక్టరు ఆ ముసలిదాని కూతురు రక్తం పద్మకి ఎక్కించటానికి

ఏర్పాటుచేశారు.

కొంత ఎక్కించిన తర్వాత "ఆమెకి ప్రమాదం వద్దు" అన్నాడు. ఆపేశారు.

"డాక్టర్!? మీరు ఏమీ భయపడకుండా ఆమెగారికి కావలసినంత రక్తం ఎక్కించండి. మీరు నర్సు అనుకున్న మాటలు విన్నాను. నాలుగు రోజులు కంటే ఎక్కువ బ్రతకన న్నారు. అది నేను విన్నానండి! అందామె.

పద్మకి కావలసినంత రక్తం ఎక్కించారు. పద్మ ప్రమాదస్థితినుంచి బయటపడింది.

ముసలిదాని కూతురు రక్తం కూతురికి ఎక్కించారని కూడా విమలమ్మకి చెప్పలేదు ఎవ్వరు.

పద్మకి తప్పిందిలే ప్రమాదం అనుకుని హాయిగా ఊపిరిపీల్చుకున్నారందరు. అనుకోని విధంగా పుట్టిన పిల్లలిద్దరు మరణించారు.

"పద్మకి తన పిల్లలు చనిపోయారు అని చెపితే గుండె ఆగిపోతుందేమో అని ఎక్కడయినా ఒక పసిపిల్లను తెచ్చి ఆమె పక్కలో పడుకోబెట్టండి" అని సలహా ఇచ్చాడు డాక్టరు.

ముసలిదాని కూతురు చనిపోయింది. ముసలది లబోదిబో అని ఏడుస్తోంది. వెంటనే కిషోర్ ఆమె రూమ్‌లోకి వెళ్ళి ఆమె బిడ్డను తెచ్చి పద్మ పక్కలో పడుకోబెట్టాడు. ఈ పనివల్ల విమలమ్మకి అల్లుడంటే కోపమొచ్చి భర్తతో సహా తన ఇంటికి వచ్చేసింది.


ఆ బిడ్డే ఇప్పటి కృష్ణసాగర్‌గా పెరిగి పెద్దవాడయ్యాడు. మంచితనం, అందం, చదువు, ఐశ్వర్యం అన్నీ వున్న యువకుడు. ఆలోచనా సముద్రంలో మునిగివున్న రాజా రావు భార్య పిలుపుకి తుళ్ళిపడి చూచాడు.

* * *

"ఏమండీ! శిరీష ఉత్తరం రాసిందండి అబ్బాయికి. అబ్బాయి పెళ్ళి గురించి" అంది పద్మ.

"పెళ్ళికూతురు ఎప్పుడు దొరికితే అప్పుడు వెంటనే పెళ్ళే!" అన్నాడు నవ్వుతూ కిషోర్.

"శిరీషను చేసుకోవటం మీకిష్టంలేదా?'



## మందు

"భూమి తనలో తాను తిరుగుతుందని నువ్వెలా చెప్పగలవ్?" రామూని అడిగాడు టీచర్

"మొన్న రాత్రి నా దగ్గుమందు అనుకొని మా నాన్నారి మందు తాగినప్పుడు అర్థమైంది సార్!" చెప్పాడు రాము.

—మోటూరి రాధ
(సికింద్రాబాద్)

అంది విషణ్ణారంగ.

"చిన్న పవరణ నాకు కాదు అబ్బాయికే!

"వాడికెందుకు ఇష్టంలేదూ? మీకు ఇష్టం లేదని చెప్పరాదూ?" అప్పుడే వచ్చిన కృష్ణసాగర్, "ఏమిటమ్మా! కోపంగా వున్నావు?" అడిగాడు ఆమె పక్కనే కూర్చుంటూ.

"చూడు కృష్ణా! శిరీష అంటే నీకు ఇష్టమే కదూ?"

"ఎవరన్నారమ్మా లేదని?"

"మీ నాన్నగారూ!"

"చెప్పండి! మాట్లాడరే?"

"దీనికి నాన్నగారు ఏమి చెపుతారు?"

"అదే బాబూ! నీకు, శిరీషకి పెళ్ళి జరిపించండి అంటే...?"

"అమ్మా! శిరీషతో నాకు పెళ్ళా! లేదమ్మా! ఆమెను ఆ దృష్టితో ఎప్పుడూ చూడలేదు!" అని గబగబ వెళ్ళిపోయాడు అక్కడనుంచి కృష్ణసాగర్.

అవాక్కయిపోయింది పద్మ.

చెక్కు చెదరని చిరునవ్వుతో చూస్తున్నాడు కిషోర్.

"మీకు నవ్వులాటగా వుందా?" అంది అక్కసుగా.

"పిచ్చి పద్మా! అబ్బాయి అభిప్రాయం తెలుసుకునే నేను మౌనంవహించాను!"

"నాకెందుకు చెప్పలేదు?"

"ఇన్నాళ్ళు నాతో కాపురం చేసావు ఆమాత్రం అర్థం చేసుకోలేవు" అనునయంగా అన్నాడు.

* * *

కృష్ణసాగర్ కి మనస్సంతా చికాకుగావుంది. తన పుట్టుక ఒక రహస్యం అన్నమాట. తండ్రిలేని బిడ్డవి. తండ్రి వున్నా నేను నీ బిడ్డకు తండ్రిని కాదు పొమ్మన్నాడుట, మా అమ్మను. వాడు స్వయంగా ఇప్పుడు తల్లి అయిన పద్మకి అన్న. నాన్నగారు చెప్పిన మాటలు ఇప్పటికీ చెవుల్లో గింగురుమంటున్నాయి.

ఆ రోజు...

"కృష్ణా! కృష్ణా! శిరీష గురించి నీ అభిప్రాయం?" అడిగాడు కిషోర్.

"ఆమెను గురించి నా అభిప్రాయం ఎందుకండీ?"

ఆ అమ్మాయి నీ మీద ఆశలు పెంచుకుంది కాబట్టి!"

"నాకు ఎటువంటి అభిప్రాయం కలుగలేదు ఇప్పటివరకు!"

"ఇకముందు కూడా అలాగే ఉండాలి తెలిసిందా?"

"శాసిస్తున్నారా?"

"లేదు! ఆజ్ఞాపిస్తున్నాను!"

"అంటే...?"

"ఆమె నీకు చెల్లెలవుతుంది కాబట్టి!"

"నాన్నగారూ! ఏమిటి! మీరంటున్నది?"

"అవును కృష్ణా! నీ జన్మ రహస్యం నాకు డాక్టరుకి తప్ప ఎవ్వరికీ తెలియదు. ఆఖరికి మీ అమ్మకి కూడా!"

"అంత భయంకరమైనదా! నా పుట్టుక?"

"అవును. పవిత్రమైన కన్నెపిల్ల శీలం అపహరించాడు మీనాన్న. ఆమె ఎంత మొత్తుకున్నా వినక పెళ్ళి చేసుకుంటాను

అని అబద్ధం చెప్పి తండ్రి లేని మీ అమ్మ, తన అమ్మను బ్రతికించుకుంటానికి ఉద్యోగానికి వెళ్ళింది. అప్పుడే పరిచయమైనాడు సతీష్. వాళ్ళ పరిచయం ప్రేమగా మారి ఆమె జీవితాన్ని బలిగొంది. సతీష్ మోసంచేసి పోయాడు. ఆమె ప్రవర్తన సరిగ్గా లేదని ఉద్యోగంనుంచి తీసేసారు. ఈ లోకంలో ఆడవాళ్ళు వంటరిగ ఎన్ని అవస్థలు పడుతున్నారో అన్నీ పడ్డారు. చివరికి పనిమనుషుల్లాగా మారారు. ఒకరోజు మా ఇంటికి వచ్చారు. అప్పుడు పద్మని హాస్పటల్‌కి తీసుకువెళుతున్నాం డెలివరీకి. ఆమెను కూడా హాస్పటల్‌కి తీసుకెళ్ళాను ఆటోలో. తర్వాత అన్ని సంగతులు తూచా తప్పకుండా వివరించాడు.

అలా కోపంగ వెళ్ళిపోయిన తర్వాత అత్తమామలు. డాక్టర్ కన్సల్టింగ్ రూమ్‌లోకి పిలిచి, ''కిషోర్‌గారు! మీరు తెలిసి చేసారో! తెలియక చేసారో! కానీ, మంచి పనిచేసారండి!''

''మీరేమంటున్నారో? నాకర్థము గావటం లేదండి!''

''మీరు వాళ్ళమీద జాలితో చేసారు! కానీ, మీ బావమరిది సతీష్‌చే మోసపోయిన అబల ఆమె!'' అని అవన్ని చెప్పాడు.

''మీకెలా తెలుసు?''

''ఆమె స్వయంగా చెప్పింది! మీ వెంట వున్న అత్తమామలను ఆమె ఎరుగుట. సతీష్ చూపించాడట, ఒక రోజు మా తల్లిదండ్రులని, నన్ను కాపాడారు. ఆమెకు నా రక్తం ఇచ్చి ఋణం తీర్చుకున్నాను. తర్వాత మీ పిల్లలు పోయారని తెలిసి చాలా బాధపడింది. ఆ సమయంలో ఆమె ఆఖరి దశలోవున్నది. పద్మ పరిస్థితి వివరించాను నా బిడ్డను ఆనందంగా ఇస్తాను. అది కిషోర్‌గారి కిష్టమైతేనే!'' అంది.

నేను చెపుదామనుకున్నాను. కానీ, నీవే తీసుకొచ్చావు ఆ బిడ్డని ''దానికి సాక్ష్యం! అదే నేను, సతీష్ ప్రేమించుకున్నామనటానికి!'' అని ఒక ఫోటో ఇచ్చింది! అని డాక్టర్ చూపించాడు. అది సతీష్‌తో ఆమె అతి దగ్గరగా నవ్వుతూ నిలబడివుంది. అది




## ఉద్యోగుల దేశం

మన దేశం జనాభా విషయంలోనే కాదు — ఉద్యోగుల విషయంలో కూడా ప్రపంచ ప్రసిద్ధి పొందింది. ప్రపంచంలో అత్యధిక ఉద్యోగుల్ని కలిగిన సంస్థ మన దేశంలోనే ఉంది! ఇండియన్ రైల్వేస్ 17 లక్షల ఉద్యోగులతో ఈ ఘనతను దక్కించుకొంది. అలాగే అత్యధిక ఉద్యోగుల్ని కలిగిన బ్యాంక్ కూడా మన దేశంలోనే ఉంది! మూడు లక్షల మంది ఉద్యోగులతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఈ గౌరవం దక్కింది!

— జూపిటర్.

తీసుకుని ఎవ్వరికి చెప్పద్దని మాట తీసుకుని వచ్చాను. ఇప్పుడు చెప్పు కృష్ణా!''

''నాన్నగారూ!'' అన్నాడు కృష్ణసాగర్ అంతకంటే ఏమి అనలేకపోయాడు.

''కృష్ణా! ఈ సంగతి ఎవ్వరికి చెప్పవద్దు. చెప్పావో? నా ప్రేమలో లోపం ఉన్నట్టనుకుంటాను!''

''నాన్నగారు! అంత మాటనకండి. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో మీ నీడలో పెరిగే అదృష్టం కలిగింది!''

''చాలు! ఇక ఆ సంగతి మరిచిపోయి మునుపటిలాగ ఉండు!'' అన్నాడు కిషోర్.

* * *

శిరీష వచ్చిన ప్రతి సంబంధాన్ని తిప్పి పంపించింది. అత్తయ్య వాళ్ళు ఊరువెళుతున్నాని చెప్పి వచ్చింది.

కృష్ణసాగర్ ఆమెతో చనువుగానే ఉంటున్నాడు చెల్లెలుగానే. కానీ, శిరీష మరొక రకంగా అర్థం చేసుకుంది ఆ చనువును.

ఆ రోజు కృష్ణసాగర్ వెంట ఒక యువతి వచ్చింది. చాలా అందంగా ఉంది.

''శిరీషా! ఈమె ఎవరో తెలుసా?''

తెలియదన్నట్టు తల ఊపింది!

''నాకు కాబోయే భార్య. పేరు ఉష!''

''బావా!'' పెద్దగా అరిచింది శిరీష.

''ఏంటి శిరీ! ఏమైంది?'' ఆతృతగ అడిగాడు కృష్ణ.

''ఏంలేదు!'' అని అక్కడనుంచి వెళ్ళిందామె. తర్వాత తల్లిదండ్రులకు పరిచయం చేసాడు. తన ఆఫీస్‌లోనే పనిచేస్తుంది ఉషకూడా. కృష్ణసాగర్ అంటే చచ్చేంత ఇష్టం ఉషకి. ఈ రోజు ''మా ఇంటికి వస్తారా?'' అని అడుగగానే ఎగిరి గంతేసిందామె. తర్వాత అన్ని ఆమెతో మాట్లాడి తీసుకువచ్చాడు.

కాఫీ టిఫిన్ అయిన తర్వాత, ఆమెను పంపించి వచ్చాడు కృష్ణ. ఆ రాత్రి భోజన సమయంలో ''గుడ్ సెలెక్షన్ కృష్ణా నీది!'' అన్నాడు కిషోర్.

''థాంక్స్‌ండి!'' అన్నాడు కృష్ణ. ముభావంగా ఉన్నారు మేనత్తా, మేనకోడలు. ఈ పరిస్థితి ప్రాణ సంకటంగా ఉంది శిరీషకు.

''మావయ్యా! మీరు ఒప్పుకుంటున్నారా? బావనిర్ణయాన్ని!'' అడిగింది ధైర్యంగా శిరీష.

''వాడి పెళ్ళి వాడిష్టం. మనదేముంది చెప్పుశిరీ! వాడు నిర్ణయించుకున్న అమ్మాయిని చేసుకుంటాడు!''

''మామయ్యా! బావకోసం వచ్చిన ప్రతి సంబంధాన్ని తిరగగొట్టాను. ఎంతో ఆశపడి ఇంతదూరం వచ్చాను!'' ఏడుపు గొంతుతో అని పళ్ళెంలో చెయ్యికడిగి వెళ్ళిందామె.

''శిరీ! ఏం పనమ్మా! నువ్వు చేసింది!'' అన్నాడు కిషోర్.

''చాల్లేండి! మీ పనులు మీరూను. పిచ్చిపిల్ల ఆశపడి వచ్చింది!'' అంది పద్మ.

''అమ్మా! శిరీకి తెలియదు నీకూ తెలియదా? నాకు శిరీషంటే ఆ అభిప్రాయం లేదని చెప్పాగా. ఇక్కడికి వచ్చినంత మాత్రాన నష్టమేమీలేదు. మనమే అన్ని విధాల శిరీషకు తగినవాడ్ని చూసి పెళ్ళిచేద్దాం!''

తృప్తిగా చూసుకున్నాడు కొడుకువైపు కిషోర్. భోజనం అవగానే శిరీష గదిలోకి వెళ్ళాడు కృష్ణ. "శిరీ! ఎందుకు నా మీద కోపం!" మృదువుగా అడిగాడు.

"నేనెవరిని బావా! కోపం తెచ్చుకుంటూ నికి ఉందిగా ఆ వన్నెలాడి ఉష!" అంది ఉక్రోషంగా.

నవ్వుకున్నాడు కృష్ణ ఆ మాటకి. "శిరీషా! నన్ను ప్రేమించావా?" అడిగాడతను.

"మనస్ఫూర్తిగా!"

"ఆ అవకాశమెవరిచ్చారు నీకు?"

"బావగ పుట్టటమే!"

"మరి... మీ తల్లిదండ్రులకి ఎందుకిష్టం లేదు. మీ **బామ్మ, తాతయ్యకి** ఎందుకిష్టం లేదు!"

"బావా! నాకు దక్కని ఆ అదృష్టం ఉషకి దక్కనివ్వను. నా వాళ్ళు ఇష్టపడితే నీకు ఇష్టమే కదూ?"

"ఆలోచించి చెపుతాను. అయినా ఉషకి మాట ఇచ్చాను కదా శిరీ!"

"సరే బావా! ఇష్టంలేని వ్యక్తిని చేసుకుని నేను మాత్రం సుఖ పడేదేముంది?"

* * *

రాజారావుగారు లెటరు రాశారు. సతీష్ కి యాక్సిడెంటయి రెండు చేతులు తీసేశారట. ఉద్యోగం పోయింది. కాపురం మొత్తం పుట్టింటికి వచ్చారు. అని ఉంది లెటరులో. నలుగురు బయలుదేరి వెంటనే వెళ్ళారు.

సాదరంగా ఆహ్వానించారు రాజారావు దంపతులు. కృష్ణసాగర్ ని చూడగానే విలమ్మకి కోపం వచ్చింది. కానీ, తమాయించుకుంది. సతీష్, అతని భార్య కళావతి బాగ పలకరించారు. సతీష్ ఇద్దరు కొడుకులు, ఒక కూతురు శిరీష. శిరీష పెద్ద తమ్ముడు సురేంద్ర బికామ్ చదివి జాబ్ చేస్తున్నాడు. రెండవవాడు నరేంద్ర ఇప్పుడు బి.కామ్ ఫైనల్ చదువుచున్నాడు. సురేంద్ర తన ఇంటి ఓనరుగారమ్మాయి బిందుమాధవిని తల్లిదండ్రులకి చెప్పకుండా పెళ్ళి చేసుకు



న్నాడు. పెళ్ళయిన తర్వాత లెటరు రాశాడు.

ఇక రెండవవాడు నరేంద్ర ఇప్పుడే తల్లిదండ్రుల మాట వినడు చెడు స్నేహాలు, త్రాగుడు, పేకాట మొదలగు అలవాట్లన్నీ నేర్చుకున్నాడు. కూతురేమో బావను తప్ప చేసుకోను అని మంకుపట్టు పట్టింది. తన సంతానమంతా అలా అయినందుకు మనస్సు లోనే కృంగిపోతున్నారు సతీష్ దంపతులు.

అప్పుడప్పుడు తన పాత జీవితాన్ని గుర్తు తెచ్చుకుంటున్నాడు తన జీవితంలో ఎందరి ఆడపిల్లల జీవితాలతో ఆడుకున్నాడు. వాళ్ళ ఉసురే ఇప్పుడు నా సంతానానికి కొట్టింది.

ముఖ్యంగా ఒకే ఒక అమ్మాయి పేరు సరిత. ఎంత బ్రతిమాలింది. పెళ్ళి అయ్యేం తవరకు ఇలాంటివి వద్దు అని కానీ, పెళ్ళి చేసుకుంటాను అని నమ్మించి, నప్పించి అబద్దాలు చెప్పిమోసం చేసాను. ఎంతోమం ది అమ్మాయిలతో గడిపిన వారందరు హాయిగా పెళ్ళిళ్ళు చేసుకుని కాపురాలు చేసుకుంటున్నారు. వాళ్ళు కనిపిస్తే పలకరిం చే వారు కూడా.

సరిత జాడ మాత్రం తెలియదు. ఒక రోజు సరిత తల్లి, తనకు తెలిసిన వారి ఇంట్లో పనిమనిషిగా కనపడింది. వారిని ఆమె గురించి అడిగితే, "పాపం తల్లి కూతురు ఉంటారు. ఈమె నాలుగిళ్ళలో పాచిపని చేస్తాంది. వాళ్ళ కూతురు ఇంట్లో నుంచి బయటకురాదు. బ్రతికి చెడినవారు. ఒక దుర్మార్గుడి దురాగతానికి బలైపోయింది ఈమె కూతురు. వీళ్ళ ఉసురు వాడికి కొట్టకపోదు. వాడు చేసిన పాపానికి ఫలితం అనుభవించకపోడు'' అంటూ జాలితో మొ దలుపెట్టి శాపనార్థాలు పెడుతూ ముగించా రు.

వారి మాటలే చెవుల్లో గింగురు మంటు న్నాయి. వారు అన్నది అక్షరాల జరుగుతుంది ఇప్పుడు. ఎవరు చేసుకున్నపాపం వారు అనుభవించక తప్పదు. చాలా ఆలశ్యంగా తన తప్పు తెలుసుకున్నాడు సతీష్. పశ్చాత్తా పపడుతున్నాడు.

* * *

కృష్ణసాగర్ సతీష్ దగ్గర కూర్చున్నాడు. ఎప్పుడు చూచిన మనిషే అయిన ఈ రోజు కొత్తగ సతీష్‌వైపు చూస్తున్నాడు కృష్ణసాగర్. సతీష్ ఇబ్బందిగ ఫీలయ్యాడు. పదినిమిషాల కి పద్మ, కిషోర్, రాజారావు కూడా వచ్చారు అక్కడికి.

"చూడరా! అన్నయ్యా! మీ బావగారు, మన శిరీషను, కృష్ణకి చేసుకోరట!'' ఫిర్యా దు చేసింది పద్మ.

"చిన్న సవరణ బావగారూ! చేసుకోనన్న ది నేను కాదు కృష్ణ!'' నవ్వుతూ చెప్పాడు కిషోర్.

"వాడు చిన్నవాడు, వయస్సులో ఉన్నవా డు. ప్రేమ, దోమ, మనసుగినస్సు అంటూ ఉపన్యాసాలు చెపుతాడు. ఈ రోజుల్లో కుర్రాళ్ళకి ఇదో ఫ్యాషనైంది. వాడిని మీరు సమర్థిస్తున్నారు కదా? అలకాదు అని ఖండి స్తే కదా మీరు అదే నా బాధ!'' అంది ఉక్రోషంగా.

"పిచ్చిదాన! వాడేమీ చిన్నపిల్లాడు కాదు మనం చెప్పటానికి. వ్యర్థుడు కాదు. కాబట్టి వాడికి మనం చెప్పేది ఏమిలేదు. వాడిష్టమొ చ్చినట్టు చేసుకుంటాడు. తల్లిదండ్రులుగా మనం వాడిని ఆశీర్వదించి అక్షింతలు

వేద్దాము."

"మావయ్యా! మీరు అంతేనా చెప్పేది. అయితే నా మాట కూడ వినండి! నేను బావను తప్ప మరొకరిని పెళ్ళిచేసుకోను. అంతేకాదు. బావని కూడా మరొకరిని చేసుకోనివ్వను. బావ మరొకరితో పెళ్ళి తలపెట్టాడో అతనిని చంపి నేను చస్తాను. దీనికి తిరుగులేదు. ఎవ్వరు చెప్పిన వినను" అంది శిరీష. ఎంతో దృఢంగా పలికింది ఆమె కంఠం.

అందరు కొయ్యబొమ్మల్లా చలనం లేకుండా ఉండిపోయారు. మరో ఐదు నిమిషాలకి "ఏమిటే? ఇష్టంలేని పెళ్ళి చేసుకుంటావా? నువ్వంటే అతనికిష్టం లేనప్పుడు" అంది విమలమ్మ.

'దీనికంతటికి కారణం మీరే! బావను ఎప్పుడు వద్దంటారు. మన ఇంటికి వస్తే చులకనగా తేలికగా చూస్తారు. అందుకే బావ మనసు విరిగిపోయింది. మీరు చేసిన పనికి నేను శిక్ష అనుభవిస్తున్నాను" అంది కోపంగా శిరీష.

సతీష్ కలుగచేసుకుని "బావగారూ! పెద్దలు చేసిన తప్పుకి పిల్లలకి శిక్ష వేయకూడదు. అన్ని తెలిసిన వారు మీరు. నేను మీకు తగిన వాడిని కాకపోయినా, మీ వాడికి మా అమ్మాయి సరైనది నా మాట విని దాని జీవితం పాడుచేయకండి ప్లీజ్" అన్నాడు.

ఏమిబదులు చెప్పలేదు కిషోర్.

"నువ్వు చెప్పు కృష్ణ!" మేనల్లుణ్ని అడిగాడు సతీష్.

"నాన్నగారి ఇష్టం. నాదేమీలేదు" అన్నాడు కృష్ణ. కొడుకువైపు ఒకసారి చూసాడు కిషోర్.

తండ్రి చూపులను తట్టుకోలేనట్టు తలదించుకున్నాడు కృష్ణ. కళావతి, రాజారావు, పద్మ పట్టుబట్టి అడిగారు. ఇక తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది కిషోర్‌కి.

"నేను చెప్పేది మీకు అబద్ధంగా తోచవచ్చు. కానీ, ఇది పచ్చి నిజం. మీకు బాధ కలిగించినా చెప్పక తప్పటంలేదు. శిరీష్ కృష్ణకి చెల్లెలవుతుంది."

అందరూ ఆశ్చర్యంలో మునిగిపోయారు.



## కిక్

అప్పారావుతో అన్నాడుదేవదాసు—

"బ్రాందీ విస్కీల్లాంటివి తాగటం ఎంత అనర్థదాయకమో నాకు బాగా తెలిసొచ్చింది గురూ!"

"వెరీ గుడ్! ఐతే ఇకనుంచి తాగటం మానేస్తున్నట్టేనా?"

"అహహా... అది కాదు! ఎలా వుంటుందో చూద్దామని చిన్న ప్రభుత్వ సారాయి రుచ్చూశా! కిక్‌లో అట్టే తేడా లేదు! అలాంటప్పుడు ఎక్కువ డబ్బులు తగలేసి బ్రాందీ విస్కీలాంటివి తాగటం వేస్ట్ కదా?" విడియంగా అసలు విషయం చెప్పాడు.

మోటూరి రాధ
(సికింద్రాబాద్)

"అంతా అబద్ధమే!" అంటూ అరిచారు

"అలా అంటారని ముందే తెలుసు ఇప్పుడే వస్తా" అని లోపలికి వెళ్ళి ఒక కవరుతో తిరిగివచ్చాడు కిషోర్.

* * *

ఆ కవరు చూపించి అంతా పూర్తిగా చెప్పేశాడు కిషోర్. సిగ్గుతో తలవంచుకున్నాడు సతీష్.

అది స తీ ష్, సరితల ఫోటో.

అతని తల్లిదండ్రులు కొడుకుని ముక్కు చివాట్లు పెట్టారు. భార్యకళావతి అతని ముఖం చూడలేక వెళ్ళిపోయింది అక్కడనుంచి. ఇక శిరీష ఏమి మాట పలుకులేకుండా ఉండిపోయింది. పద్మ భర్తవైపు ప్రేమ, భక్తి, ఆరాధన, ఆత్మీయత అన్నీ కలిసి కలబోసిన తన కళ్ళతో భర్తవైపు చూసింది.

కృష్ణసాగర్ రెండు చేతులు పట్టుకుని "నన్ను క్షమించుబాబూ! నావలనే మి అమ్మకు అన్ని కష్టాలు వచ్చినయి. ఆమెకు చేసిన అన్యాయానికి ప్రతిఫలం అనుభవిస్తున్నాను. నేనుకాదు నా పిల్లలుకూడా అనుభవిస్తున్నారు!" అంటూ పశ్చాత్తాపంతో వేడుకున్నాడు సతీష్.

బదులు ఏమీ పలకలేదు కృష్ణసాగర్.

విమలమ్మ కళ్ళకి కృష్ణసాగర్ కొత్తగా కనిపిస్తున్నాడు. అతనిమీదుండే తేలికభావం ఇప్పుడు మచ్చుకయినా లేవు ఆమెలో. ఎంతో ప్రేమగా అతని దగ్గరకు వచ్చి "బాబూ! నన్ను క్షమించు తండ్రీ!" అంటూ చేతులు పట్టుకుంది.

ప్రపంచంలో ఎనిమిదవ వింత జరిగినట్టు అతి ఆశ్చర్యపోయాడు కృష్ణసాగర్.



డిజైన్: ఆర్.సత్యవతి (మద్రాసు)